జాతీయ
వార్తా ప్రపంచం

ఆగా ఖాన్ ఫౌండేషన్‌తో తెలంగాణకు కొత్త బంధం!

విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దాం

మూసీ పునరుజ్జీవనం.. వారసత్వ కట్టడాల పరిరక్షణకు సహకరించండి

ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి, సెప్టెంబర్ 15 : తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత విస్తృతంగా భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పర్యాటక రంగాల అభివృద్ధికి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భారత పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–ఎతో సీఎం రేవంత్‌రెడ్డి తాజ్ ఫలక్నుమా ప్యాలెస్‌లో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి, వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలను సీఎం గుర్తుచేశారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు.

వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర :

తెలంగాణ వారసత్వ సంపదను పరిరక్షించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనం, కుతుబ్షాహీ టూంబ్స్ పునరుద్ధరణ జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రణాళికలను ప్రిన్స్ రహీమ్‌కు వివరించారు.

చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు సహకారం :

మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీకి అనుకూలంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. చారిత్రక సిటీ కాలేజ్, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని కోరారు. గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత భవనాన్ని వారసత్వ సంపదగా పరిరక్షించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక ఆహ్వానం :

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–ఎను సీఎం ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని తెలిపారు. 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని, సుమారు 15 వేల ఎకరాలను గ్రీన్‌జోన్గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీ పూర్తిగా నెట్–జీరో నగరంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు.

యూనివర్సిటీ ఏర్పాటుకు విజ్ఞప్తి

ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలోనూ ఫౌండేషన్ మరింత సహకారం అందించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

సైఫాబాద్ పోలీస్ స్టేషన్లోనే దాడి ఎలా జరిగింది?

ఘటనపై సిట్‌తో సమగ్ర దర్యాప్తు చేయాలి: ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

పోలీసుల సమక్షంలో 15 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు ఎలా ప్రవేశించారు?

బీఆర్ఎస్ ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్లు ఎందుకు నమోదు చేయడం లేదు?

హైదరాబాద్, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి, సెప్టెంబర్ 15 : సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత సహాయకుడు (రారా), పీఆర్వోపై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడి ఘటనపై వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. సెప్టెంబర్ 7న అసెంబ్లీ ఘటనకు సంబంధించి మహేష్, మహేందర్ రెడ్డిలను విచారణకు పిలిచిన పోలీసులు, వినాయక చవితి రోజున వారిని గంటల తరబడి స్టేషన్లోనే ఉంచారని ఆరోపించారు. మధ్యాహ్నం వరకు ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడం, కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, అనంతరం సుమారు 15 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు పోలీస్ స్టేషన్లోకి ప్రవేశించి దాడికి ప్రయత్నించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. "పోలీసుల కళ్ల ముందే ముసుగులు ధరించిన వ్యక్తులు పోలీస్ స్టేషన్లోకి ఎలా ప్రవేశించారు? వారు దాడికి ప్రయత్నించిన తర్వాత ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎలా బయటకు వెళ్లగలిగారు?" అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడంలో చూపుతున్న వేగం.. బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నివాసం, పార్టీ ఎమ్మెల్యేలపై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడులపై ఇచ్చిన ఫిర్యాదుల విషయంలో ఎందుకు కనిపించడం లేదని ఆయన నిలదీశారు. డీజీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఈ ఘటనపై ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన అన్ని ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, పోలీసులపై కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా దర్యాప్తు జరిగేలా స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ఇంజనీరింగ్ విజయానికి కృషి, ఆవిష్కరణలే కీలకం

విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

హైదరాబాద్, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి సెప్టెంబర్ 15 : ఇంజనీరింగ్ విద్యార్థులు కష్టపడి పనిచేయడంతో పాటు సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నిపుణులు సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పటేల్గూడలోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ శాస్త్రీయ అధికారి డాక్టర్ కె. శివకుమార్ మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, అంకితభావంతోనే విజయాన్ని సాధించవచ్చన్నారు. విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. గౌరవ అతిథి ఎం. దేవానంద్ (పీహెచ్ అండ్ ఎంఈ, తెలంగాణ) మాట్లాడుతూ ఇంజనీర్లు తమ పరిజ్ఞానాన్ని సమాజ, దేశాభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. కళాశాల కార్యదర్శి కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం, సేవల నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని అన్నారు. కోశాధికారి బి. శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమేష్ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు నైతిక విలువలు, సృజనాత్మకత పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి సెప్టెంబర్ 15 : గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. మంగళవారం చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు వైద్యం ఏ విధంగా అందిస్తున్నారో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఆసుపత్రిలోని వివిధ గదులు, మెడికల్ స్టోర్ను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు పుస్తకాలను తనిఖీ చేసి, సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రసవ సమయం సమీపిస్తున్న గర్భిణీ స్త్రీలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీ కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. వైద్య సిబ్బంది విధులకు సమయపాలనతో హాజరు కావాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

ఉద్యోగులు మీ బానిసలు కాదు.. గుర్తుంచుకోండి

హామీలు అమలు చేయకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలి: కవిత

18లోగా సమస్యలు పరిష్కరించాలి

32 నెలలుగా డీఏ ఇవ్వకపోవడం దారుణం..

51% ఫిట్మెంట్ ప్రకటించాలి

317 జీవో బాధితులు, 2003 బ్యాచ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

హైదరాబాద్, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి సెప్టెంబర్ 15 : ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ఈ నెల 18లోగా నెరవేర్చాలని టీఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే హైదరాబాద్ దిగ్బంధానికి ఉద్యోగ సంఘాలు సిద్ధం కావాలని, వారి పోరాటానికి టీఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ప్రకటించారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల సదస్సులో ఆమె మాట్లాడారు. 'మాట తప్పడం.. మడమ తిప్పడం రేవంత్‌రెడ్డి ట్రేడ్మార్క్' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అడుగుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరించడం సరికాదన్నారు. "ఉద్యోగులు మీ బానిసలు కాదు.. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి" అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని కవిత గుర్తుచేశారు. ప్రభుత్వానికి మెరుగైన, పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం తప్పనిసరి అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిర్లక్ష్యం చేయడం వల్ల పరిపాలన కూడా సజావుగా సాగడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు 32 నెలలుగా డీఏ ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, వెంటనే బకాయి డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ గడువు ముగిసే పరిస్థితి ఉన్నందున ఉద్యోగులకు తక్షణమే 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని కోరారు. 2003లో నియమితులైన ఉపాధ్యాయులు, పోలీసులకు ఓపీఎస్ అమలు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్రంగా దెబ్బతింటోందని కవిత ఆరోపించారు. దాదాపు 600 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ ఎంఈఓలు ఉండటం పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. గురుకులాలు, డిగ్రీ కళాశాలల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే అనవసరమైన రిపోర్టులు, ఇతర పనులు తగ్గించాలని సూచించారు.

ధ్వజారోహణంతో వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం



తిరుమల, జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి సెప్టెంబర్ 15 : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం 6.21 నుండి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దజీయర్, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, కంకణ బట్టర్ శ్రీ వెంకట రాఘవ దీక్షితులు, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

IDBI BANK
CIN: L65190MH2004GOI148838

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, బషీర్‌బాగ్ బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: మహవీర్ హౌస్, బషీర్‌బాగ్ స్క్వేర్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500 029.

ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ - 2 ప్రతిపాదన
దిగువ తెలిపిన వ్యక్తులకు/సంస్థలకు నోటీసు

దిగువ తెలిపిన ("మీరు/మీ యొక్క") సంస్థలు/వ్యక్తులపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (వాణిజ్య బ్యాంకులు-ఉద్దేశపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతదారుల పట్ల అనుసరించే విధానం) డైరెక్షన్స్, 2025 తేది: 28 నవంబర్, 2025 ("ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్") క్రింద ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") ప్రొసీడింగ్స్ తీసుకున్నది. "ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ-2 ("WDIC-II") యొక్క ప్రాథమిక పరిశీలన ఆధారంగా **01 జూన్, 2026** తేదిన ఒక షోకాజ్ నోటీసు ("SCN") జారీ చేసింది. అందులో "ఉద్దేశపూర్వక ఎగవేత" ఒక సంఘటన లేదా పలు సంఘటనలు ఉన్నట్లు కనబడినది. దీనికి అనుగుణంగా రికార్డులు పరిశీలించిన మీదట మరియు వాస్తవాలకు సంబంధించి మరియు పరిస్థితులకు సంబంధించి (అందిన దాఖలుతో సహా) WDIC-II దిగువ యోగ్యతలపై "ఉద్దేశపూర్వక ఎగవేతదారు(లు)" గా మీరు ప్రకటించబడేందుకు అర్హులు.

పేరు & చిరునామా	హోదా	ఉద్దేశపూర్వక ఎగవేతదారు యోగ్యత
మెస్సర్స్ మిస్‌పూల్ రాక్ ఫైబర్స్ లిమిటెడ్, 8-2-568/ఎ/1/12, ప్లాట్ నెం. 15, రోడ్ నెం.10, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034	రుణగ్రహీత	నిబంధన నెం. 3(1)(xviii)(A)(a)
శ్రీ రాజేంద్ర కుమార్ బద్రుకా తండ్రి లేట్ శ్రీ గోపీకిషన్ బద్రుకా, ఇంటి నెం. 8-1-398/399, లక్ష్మీ సదన్, హకీంపేట్ రోడ్, టోలిచౌకి హైదరాబాద్ - 500008	మేనేజింగ్ డైరెక్టర్	నిబంధన నెం. 3(1)(xviii)(A)(a)
శ్రీ దామోదర్ లాల్ బద్రుకా తండ్రి లేట్ శ్రీ గోపీకిషన్ బద్రుకా ఇంటి నెం. 8-1-398/399, లక్ష్మీ సదన్, హకీంపేట్ రోడ్, టోలిచౌకి హైదరాబాద్ - 500008	డైరెక్టర్	నిబంధన నెం. 3(1)(xviii)(A)(a)

తదనుసారంగా, (1) ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్ క్రింద తర్వాతి అనుసంధానము చేయబడే తమ ప్రతిపాదన క్రింద తదుపరి ప్రొసీడింగ్స్ కోసం బ్యాంకు యొక్క ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ-2 ("WDRC-II") సమక్షములో తమ ప్రతిపాదను WDRC-II దాఖలు చేయాలని, మరియు (2) ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్‌లోని పేరా 5(7)లో అందుల ప్రకారం ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా మిమ్మల్ని ఎందుకు పరిగణించరాదో **15 (పదిహేను) రోజులలోగా** సదరు ప్రతిపాదనపై WDRC-II సమక్షములో ఏదైన వ్రాతపూర్వక ప్రాతినిధ్యం దాఖలు చేసే అవకాశం ఇవ్వడానికి గురించి తెలియజేసేందుకు **02 సెప్టెంబర్, 2026** తేదిన మీకు ఒక లేఖ జారీ చేయబడింది.

సదరు **02 సెప్టెంబర్, 2026** తేది గల లేఖ తిరిగి వచ్చినది/అందజేయబడలేదు. సదరు ప్రతిపాదన గురించి మీకు బహిరంగముగా నోటీసు ఇవ్వబడినది మరియు WDRC-II సమక్షములో ఏదైన మీరు వ్రాతపూర్వక ప్రాతినిధ్యం సదరు ప్రతిపాదనపై దాఖలు చేయుట కోసం సదరు సమయం బహిరంగముగా తెలియజేయబడినది.

ఒక వేళ మీరు WDRC-IIకు మీ వ్రాతపూర్వక ప్రాతినిధ్యం సదరు **15 (పదిహేను) రోజులలోగా** అందని సందర్భములో మీకు ఎటువంటి వ్రాతపూర్వక ప్రాతినిధ్యం దాఖలు చేయడానికి ఏమీ లేదని భావించబడుతుంది మరియు బ్యాంకు ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌కు అనుగుణంగా తదుపరి చర్య తీసుకుంటుంది.

WDRC-II సమక్షములో స్వయంగా వినిపించే అవకాశం వినియోగించుకొనే విషయంలో ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌లోని పేరా 5(9) కూడా మీ దృష్టికి తీసుకురావడమైనది.

మీరు స్వయంగాగాని లేదా మీ అధికారం పొందిన ప్రతినిధి ద్వారా (గుర్తింపు రుజువు దాఖలు చేస్తూ) లేదా మీ నమోదిత ఇ-మెయిల్ ఐడి **g.ganesh@idbi.co.in** నుండి బ్యాంకు పంపిన ఇ-మెయిల్ ద్వారా గాని **మహవీర్ హౌస్, బషీర్‌బాగ్ స్క్వేర్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029** లో గల బ్యాంకు నుండి సదరు లేఖ/WDRC-II ప్రతిపాదన మీరు పొందవచ్చును.

ఈ నోటీసు వెలువరించిన అందినట్లుగా భావించవచ్చును మరియు బ్యాంకు నుండి లేదా సదరు లేఖ/ప్రతిపాదన పొందని లేదా పొందలేకపోయిన మీకు ఇచ్చిన సదరు లేఖ/WDRC-II ప్రతిపాదన అందజేయడం సరిపోగలదని కూడా భావించవలెను.

శ్రీ డి వి కృష్ణా రెడ్డి,
డిజిఎం, చాపెల్ రోడ్, హైదరాబాద్
తేది: 15-09-2026

IndusInd Bank

ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
నెం. 1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్ధన చాంబర్స్, బేగంపేట్,
హైదరాబాద్-500016.

సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా రెఫర్ చేయబడును) క్రింద స్థిరాస్తి యొక్క అమ్మకం.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన ఆస్తిని తనఖా/కుదువ పెట్టగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకొని, దిగువ తెలిపిన బకాయిలు మరియు దిగువ వివరించిన విధముగా వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు, వగైరాతో రాబట్టుకొనుట కొరకు దిగువ తెలిపిన విధంగా ఇ-వేలం ద్వారా వాటిని విక్రయించెదరు. దిగువ తెలిపిన ఆస్తి దిగువ వివరించిన విధముగా బకాయిలు వసూలు చేసుకొనుటకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (ఇకమీదట సదరు రూల్స్‌గా వ్యవహరించబడును)లోని రూల్ నెం. 8 & 9 క్రింద **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే"** ప్రాతిపదికన విక్రయించబడును.

రుణగ్రహీత/హామీదారుల పేరు	రావలసిన బకాయిలు
రుణగ్రహీత : **శిల్పా అగర్వాల్, భర్త: నితిన్ కుమార్ అగర్వాల్,** ఫ్లాట్ నెం. 31, ఇంటి నెం. 5-9-122/ఎ/1/31, మహేశ్వరి రెసిడెన్సీ, ఆదర్శ్ నగర్, హైదరాబాద్ - 500063. హామీదారులు: **శ్రీ కునాల్ గుప్త, శ్రీమతి దుర్గ అగర్వాల్, శ్రీ నితిన్ కుమార్ అగర్వాల్.**	31.08.2026 నాటికి రూ. **1,24,23,072/-** (రూపాయలు ఒక కోటి ఇరవై నాలుగు లక్షల ఇరవై మూడు వేల డెబ్బై రెండు మాత్రమే)
రుణగ్రహీత: **కునాల్ గుప్త, తండ్రి రఘునాథ అగర్వాల్,** ఇంటి నెం. 21-2-579, ఉర్దూ షరీఫ్, పటేల్ మార్కెట్, చార్మినార్, హైదరాబాద్-500002. హామీదారులు: **శ్రీమతి శిల్పా అగర్వాల్, శ్రీమతి దుర్గ అగర్వాల్, శ్రీ నితిన్ కుమార్ అగర్వాల్.**	31.08.2026 నాటికి రూ. **1,66,28,990.42** (రూపాయలు ఒక కోటి అరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై మరియు పైసలు నలభై రెండు మాత్రమే)
రుణగ్రహీత: **దుర్గా అగర్వాల్, భర్త కునాల్ గుప్త,** ఇంటి నెం. 21-2-579, ఉర్దూ షరీఫ్, పటేల్ మార్కెట్, చార్మినార్, హైదరాబాద్-500002 హామీదారులు: **శ్రీమతి శిల్పా అగర్వాల్, శ్రీ కునాల్ గుప్త, శ్రీ నితిన్ కుమార్ అగర్వాల్**	31.08.2026 నాటికి రూ. **1,20,46,006/-** (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షల నలభై ఆరు వేల ఆరు మాత్రమే)
రుణగ్రహీత: **నితిన్ కుమార్ అగర్వాల్, తండ్రి విశ్వనాథ్ అగర్వాల్,** ఫ్లాట్ నెం. 31, ఇంటి నెం. 5-9-122/ఎ/1/31, మహేశ్వరి రెసిడెన్సీ, ఆదర్శ్ నగర్, హైదరాబాద్ - 500063. హామీదారులు: **శ్రీమతి శిల్పా అగర్వాల్, శ్రీమతి దుర్గ అగర్వాల్, శ్రీ కునాల్ గుప్త.**	31.08.2026 నాటికి రూ. **1,66,28,878.42** (రూపాయలు ఒక కోటి అరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు నలభై రెండు మాత్రమే)
భౌతిక స్వాధీనత తేది	**18.06.2026**

ఆస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు మొత్తం
తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, [illegible], మహాత్మా గాంధీ రోడ్ వద్ద ఆవరణముల నెం. 1-7-178, 182 నుండి 184 వరకు గల "ప్యారడైజ్ [illegible]" అను పేరు మరియు శైలి కలిగిన భవనములో మొత్తం భూమి విస్తీర్ణము 1480 చ.గజాలలో మొత్తం 550 చ.గజాల విస్తీర్ణము గల భూమికి సంబంధించిన అవిభాజ్యవాటాలో కార్ పార్కింగ్ కలుపుకొని 129 చ.గజాల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు మొత్తం 4,273 చ.అ.ల విస్తీర్ణం కలిగి, అలాగే ఒక్కొక్కటి 100 చ.అ.ల చొప్పున 5 కార్ పార్కింగ్ స్థలాలు కలిగి, మొత్తం 500 చ.అ.ల విస్తీర్ణం కలిగిన రెండవ అంతస్తులోని దక్షిణ వైపు భాగం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి యూనిట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం మరియు ప్రవేశ ద్వారం, తూర్పు: ఖాళీ ప్రదేశం మరియు ఎం.జి. రోడ్డు, పడమర: శ్రీమతి శిల్పా అగర్వాల్‌కు చెందిన ఖాళీ ప్రదేశం.	రూ. **3,24,75,492/-** (రూపాయలు మూడు కోట్ల ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల నాలుగు వందల తొంభై రెండు మాత్రమే)	రూ. **32,47,550/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల యాభై మాత్రమే)

వేలం వివరములు: ఆస్తి తనిఖీ తేది: 22.09.2026న మ. 02.00 గంటల నుండి మ. 03.00 గంటల మధ్య
బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది: 05.10.2026 న సా. 04.00 వరకు
ఇ-వేలం తేది: 06.10.2026న మ. 12.00 గంటల నుండి మ. 01.00 గంటల వరకు (ప్రతి 5 నిం.ల ఆటో పొడిగింపుతో)

తదుపరి వివరాల కొరకు సంప్రదించగలరు: శ్రీమతి జి.వి.ఎల్. ప్రసన్న, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ & అధీకృత అధికారి, మొబైల్ నెం. 9030929327, ఇ-మెయిల్: **godavarthi.prasanna@indusind.com**. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఇ-వేలంలో భాగంగా వారి బిడ్డ దాఖలు పూర్వమే సంబంధిత ఆస్తి యొక్క ఇ-వేలం/అమ్మకం మరియు ఇతర వివరాలకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ అనగా **https://www.indusinbank.com** లో ఏర్పాటు చేయబడిన లింకును రిఫర్ చేయగలరు. బిడ్డర్లు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ను కూడా దర్శించవచ్చును లేదా సర్వీస్ ప్రొవైడరును సంప్రదించవచ్చును.

వేలం ప్రదాత యొక్క పేరు	మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
చిరునామా	గల్ఫ్ పెట్రో కెమ్, బిల్డింగ్ నెం. 301, 1వ అంతస్తు, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గుర్గావ్, హర్యానా-122015.
సంప్రదించు వ్యక్తి	శ్రీ పి. ధరణి కృష్ణ
సంప్రదించు నెం.	+91 9948182222

SARFAESI యాక్ట్ మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ క్రింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు చట్టబద్ధమైన 15 రోజుల నోటీసుగా కూడా జారీ చేయబడుతుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-09-2026

అధీకృత అధికారి,
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటనల కొరకు సంప్రదించాల్సిన
నెంబరు : 6301908423

HINDUJA HOUSING FINANCE LIMITED

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	నాటికి రావలసిన బకాయి మొత్తం	భౌతిక స్వాధీనతా తేది
1. కుమారి మహేశ్ పెన్నెల ....రుణగ్రహీత 2. శ్రీ విజయ్ సాగర్ మహేశ్ .....సహ-రుణగ్రహీత ఇంటి నెం. 19-1-40/6/ఎ/1, బెల్లంపల్లి, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా-504208 రుణ ఖాతా నెం. **AP/WGL/MHIL/A000000031**	25.02.2025 & రూ. 10,56,902/- (రూపాయలు పది లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల రెండు మాత్రమే)	15-09-2026. రూ. 14,07,044/-	12-09-2026

ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రేషన్ మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి శివారు వద్ద 284.66 చ.గజాలు లేదా 238.00 చ.మీ.ల భూమి విస్తీర్ణములో 850.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన నెం. 19-1-40/6/ఎ/1 గల ఆర్.సి.సి. రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: నెస్కోల పెథూర్ ఇల్లు, ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: కటిక చందు ఇల్లు.

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: కరీంనగర్
తేది: 15-09-2026

సం/- అధీకృత అధికారి,
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

AXIS BANK LTD

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, నెం. 5-2-183/184,
3వ అంతస్తు, మోదీ స్క్వేర్, రాణిగంజ్,
సికింద్రాబాద్-500003.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద).

[illegible]

Ref No. AXIS/SARFAESI/SEP-26/AGRI **తేది: 08-09-2026**

క్ర.సం. 1: రుణగ్రహీత/హామీదారు ల పేరు మరియు చిరునామా: 1. శ్రీ ఆరేపల్లి సురేష్ (దరఖాస్తుదారుడు), తండ్రి ఆరేపల్లి లక్ష్మణరావు, నివాసం: ఇంటి నెం. 16-8-55/ఏ, మధురానగర్, 2వ లైన్, మమత మెడికల్ కాలేజ్ దగ్గర, గొల్లగూడెం రోడ్, ఖమ్మం (అర్బన్), ఖమ్మం జిల్లా, తెలంగాణ-507002. 2) శ్రీమతి ఆరేపల్లి పద్మ (సహ-దరఖాస్తుదారు) [illegible] ఆరేపల్లి సురేష్, నివాసం: ఇంటి నెం. 16-8-55/ఏ, మధురానగర్, 2వ లైన్, మమత మెడికల్ కళాశాల దగ్గర, గొల్లగూడెం రోడ్, ఖమ్మం (అర్బన్), ఖమ్మం జిల్లా, తెలంగాణ-507002. తాకట్టు పెట్టిన ఆస్తి చిరునామా: శ్రీ ఆరేపల్లి సురేష్ (దరఖాస్తుదారు), తండ్రి ఆరేపల్లి లక్ష్మణరావు, ఆరేపల్లి పద్మ (సహ-దరఖాస్తుదారు) [illegible], ఇంటి నెం. 16-8-ఎం20020/ఏ/1, ప్లాట్ నెం. 8 భాగము, రోడ్ నెం. 2 మధురా నగర్ కాలనీ, వెలుగుమట్ల ఖమ్మం నగరం-507002. **డిమాండ్ నోటీసు తేది: 08-09-2026, రుణ ఖాతా నెం. 1) 921030010539922, 2)921030010539935, ఎన్‌పిఏ తేది: 05-08-2026,** బకాయి మొత్తం: తేది: 06-08-2026 నాటికి రుణ ఖాతా 921030010539922 క్రింద రూ. **75,27,212/-** (రూపాయలు డెబ్బై ఐదు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల పన్నెండు మాత్రమే) (06-08-2026 వరకు మొత్తం వడ్డీ కలుపుకొని) మరియు తేది: 06-08-2026 నాటికి రుణ ఖాతా 921030010539935 క్రింద రూ. **49,937/-** (రూపాయలు నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై ఏడు మాత్రమే) (06-08-2026 వరకు మొత్తం వడ్డీ కలుపుకొని) మొత్తం కలిపి రూ. **75,77,149/-** (రూపాయలు డెబ్బై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) [illegible] స్థిరాస్తుల వివరణ: ఖమ్మం సిటీ మరియు జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల, మధురా నగర్ కాలనీ, రోడ్ నెం. 2 వద్ద ప్లాట్ నెం. 8 భాగము, సర్వే నెం. 411లో ఖాళీ స్థలం విస్తీర్ణము 210 చ.గజాలు = 175.58 చ.మీ.లలో [illegible] గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 1277.71 చ.అ.లు, మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 1277.71 చ.అ.ల కలిగిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు భవనము ఇంటి నెం. 16-8-ఎం20020/ఏ/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-0" వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 5 భాగము, ఉత్తరం: ప్లాట్ నెం. 7, దక్షిణం: ప్లాట్ నెం. 8 భాగము.

Ref No. AXIS/SARFAESI_OOO/SEP-26/AGRI **తేది: 05-09-2026**

క్ర.సం. 2: రుణగ్రహీత/హామీదారు ల పేరు మరియు చిరునామా: 1. శ్రీ రంగరాజు రంగారావు (దరఖాస్తుదారుడు) తండ్రి రంగరాజు వెంకట్రాం నర్సింహారావు, ఇంటి నెం. 3-6-16/28, గణేష్ వీధి, జనగాం, వరంగల్, తెలంగాణ- 506167. **2. శ్రీ రంగరాజు ధీరజ్ కృష్ణ భరద్వాజ్ (సహ-దరఖాస్తుదారు)** కేరాఫ్ రంగరాజు వెంకట్రాం నర్సింహారావు, ఇంటి నెం. 3-6-16/28, గణేష్ వీధి, జనగాం, వరంగల్, తెలంగాణ- 506167. **డిమాండ్ నోటీసు తేది: 05-09-2026, రుణ ఖాతా నెం. 1) 916030014923990, 2) 916030014924003. ఎన్‌పిఏ తేది: 29-08-2026,** బకాయి మొత్తం తేది: 30-08-2026 నాటికి రుణ ఖాతా నెం. **916030014923990** క్రింద రూ. **14,05,128/-** మరియు రుణ ఖాతా నెం. **916030014924003** క్రింద రూ. **10,09,308/-** [illegible]

Ref No. AXIS/SARFAESI/SEP-26/AGRI **తేది: 07-09-2026**

[illegible]

Ref No. AXIS/SARFAESI_OOO/SEP-26/SBB **తేది: 05-09-2026**

[illegible]

Ref No. AXIS/SARFAESI/SEP-26/SBB **తేది: 05-09-2026**

[illegible]

తేది: 15-09-2026
ప్రదేశం: హైదరాబాద్

[illegible]